www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 22 ఏప్రిల్ 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జెఎసి డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జెఎసి నాయకులు జనిపల్లి సత్యనారాయణ, రెడ్డి వీరాస్వామి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌లో ఎంపిడిఒ వెంకటాచారికి, జిల్లా ట్రెజరీ కార్యాలయంలో జిల్లా ట్రెజరి అధికారికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జెఎసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 జూన్ నుండి రావాల్సిన ఎరియర్స్, 11వ పిఆర్‌సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పర్సనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను 7 నుండి 10 శాతం పెంచాలని, నగదు రహిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.

ప్రారంభానికి నోచని సచివాలయాలు

- నిరుపయోగంగా ఉన్న భవనాలు
- సేవలందక ప్రజల అవస్థలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

గ్రామా పంచాయతీలకు దీటుగా వైసిపి ప్రభుత్వం నిర్మించిన నూతన సచివాలయాలు నేటికీ ఉపయోగంలోకి రాని వైనం మండలంలోని తోటపేట గ్రామంలో కనిపిస్తుంది.

తోటపేట గ్రామపంచాయతీకి సచివాలయ భవనం

కె.గంగవరంలో పూర్తి కాని గ్రామ సచివాలయం

మంజూరు కావడంతో అప్పటివరకు ఉన్న గ్రామ పంచయతీ భవనం కూల్చి అద్దె భవనంలో కొంతకాలం కార్యకలాపాలు సాగించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ సచివాలయ భవనం, ఆయుష్మాన్ ఆరోగ్య భవనం, పశువుల ఆసుపత్రి, నిర్మాణాలకు రూ.79.30 లక్షలు మంజూరయ్యాయి. వీటితో సచివాలయాన్ని, మిగిలిన భవనాలను నిర్మించారు.

2020 జనవరి 6న వీటి నిర్మాణ పనులు ప్రారంభించారు. సచివాలయ భవనాన్ని మూడేళ్లలో నిర్మించారు. దీనికి మైనర్ పనులు పూర్తి కాలేదు. సచివాలయం చుట్టూ రాళ్లు రప్పలతో అపరిశుభ్రంగా ఉంది. దీనికి తోడు ప్రహరీ గోడ పూర్తి కాలేదు. ఇప్పటికీ ఆరేళ్లు పూర్తయిన సచివాలయం ప్రారంభానికి నోచుకోలేదు. మొదట్లో కొంతకాలం బిల్లులు ఆలస్యం అయ్యాయని దీంతో నిర్మాణం నత్తనడకగా సాగిందని, రెండేళ్లుగా నిధులు విడుదల కావడంతో పలు గ్రామాల్లోని సచివాలయాలు ప్రారంభించారు. తోటపేటలో మాత్రం నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ప్రస్తుతం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో సచివాలయాన్ని నిర్వహిస్తున్నారు. రూ.లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని అప్పటి మంత్రి వేణు ప్రారంభిస్తారని పలుమార్లు ఏర్పాట్లు చేసినప్పటికీ పనులు పూర్తిగా కాక పోవడంతో ప్రారంభం వాయిదా పడుతూ వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్నా ఈ సచివాలయం ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. రూ.లక్షలతో నిర్మించి నిరుపయోగంగా ఉన్న ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని, సచివాలయంలో మైనర్ పనులు పూర్తిచేసి వెంటనే

తోటపేటలో ప్రారంభానికి నోచుకోని గ్రామ సచివాలయం

ప్రారంభించాలని, తోటపేట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

కె.గంగవరం మండలంలోని ఎర్ర పోతవరంలోనూ గత ఆరేళ్లుగా సచివాలయం నిర్మాణం కొనసాగినప్పటికీ నేటికీ పూర్తికాలేదు. రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయాలు నేటికీ పూర్తి కాకపోవడంతో పాత గ్రామపంచాయతీ భవనాల్లోనే సచివాలయాల నిర్వహణ కొనసాగుతోంది. అసంపూర్తిగా ఆగిపోయిన సచివాలయ భవనాలను వెంటనే పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు కోరుతున్నారు.

కోనసీమ రైల్వేలైన్ పూర్తికి సహకారం

ప్రజాశక్తి-అమలాపురం

కోనసీమ ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వేలైన్ ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు సహకరిస్తానని కేంద్ర సహాయ శాఖా మంత్రి శ్రీనివాస వర్మ హామీ ఇచ్చారు. సోమవారం జిల్లా పర్యటన సందర్భంగా అమలాపురం వచ్చిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మను అమలాపురం ఎంపీ హరీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ వాసుల కల సాకారం దిశగా అడుగులు ముందుకు పడుతున్నాయని తెలిపారు. నాడు తన తండ్రి బాలయోగి అంకురార్పణ చేసిన ఈ ప్రాజెక్టు ఆయన మరణం అనంతరం మరుగున పడిపోయిందని హరీశ్ పేర్కొన్నారు. 2014లో తెలుగుదేశం పార్టీ

కేంద్రమంత్రి శ్రీనివాస వర్మతో మాట్లాడుతన్న ఎంపీ హరీష్ మాధుర్

అధికారంలోకి వచ్చిన తర్వాత కోనసీమ రైల్వే ప్రాజెక్ట్ కాస్త ముందుకు సాగిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు వేగవంతం అయ్యాయన్నారు.

24న విద్యుత్ వినియోగదారుల వేదిక

ఆలమూరు : ఆలమూరు సబ్ స్టేషన్ కార్యాలయంలో ఈ నెల 24న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు రామచంద్రపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న విద్యుత్ అదాలత్‌ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులకు మంత్రి సుభాష్ భూమి పూజ

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని వెల్ల గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించనున్న కల్వర్టు, రోడ్డు పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం భూమిపూజ చేశారు. ఈ కల్వర్టు, రోడ్డు నిర్మాణంతో వెల్ల, ఏరుపల్లి, శీలంవారి సావరం, యనమదల తదితర గ్రామాల రైతులకు మేలు చేకూరనుంది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇటీవల వెల్ల గ్రామంలో రూ. 22 లక్షలతో మూడు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అంచనాలు తయారు చేస్తే నిధులు మంజూరు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, పంచాయతీ సెక్రెటరీ వివిఎస్.సుబ్రహ్మణ్యం, ఎన్‌డిఎ కూటమి నాయకులు,

అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న మంత్రి సుభాష్

యువకులు పాల్గొన్నారు.

మండపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధూర్ అన్నారు. సోమవారం మండలంలోని మాచరలో ఎంపీ ల్యాడ్స్ రూ.40 లక్షలతో ఒసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సోమవారం ఎంపీ హరీష్ మాధూర్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగుళ్ల లీలాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సిఎం చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపారు. ఆయన బాటలోనే తామంతా ముందుకు వెళుతున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు సూచనల ప్రకారం మండపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుడాల జయబాబు, పుత్సల శ్రీనివాస్, కోరుమిల్లి సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, కపిలేశ్వరపురం సర్పంచ్ సాక శ్రీనివాసు, గొడవర్తి సత్యనారాయణ, గుడిసె ప్రసాద్, కోన భగవాన్, గుడాల చినరాజు, మట్టపర్తి శ్రీరామమూర్తి, వనుం వెంకన్న, జాస్తి అబ్బు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పువ్వుల చిట్టిబాబు, మాజీ ఎంపిపి నెక్కంటి శ్రీరామ్ జి.చలికి నారయ్య, అడపా సత్తిబాబు, బడుగు నల్లయ్య పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంపీ హరీష్ మాధూర్

అర్జీలు స్వీకరిస్తున్న డిఆర్ఒ రాజకుమారి

పూర్తి స్థాయిలో అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం

ప్రతి అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) దరఖాస్తుల పరిష్కారం ఉండాలని డిఆర్ఒ బిఎల్ఎన్.రాజకుమారి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.మాధవి, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు సాయినాథ్, జైచంద్ర గాంధీ, ఎస్.మధుసూదన్, ఎస్‌డిసి కృష్ణమూర్తి ప్రజల నుంచి 266 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ పరిష్కార విధానం స్థితిగతులపై సంతప్తి స్థాయిలను ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా స్వీకరిస్తున్నట్టు తెలిపారు. దరఖాస్తుదారునితో మర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తూ సమస్యలను సావధానంగా విని అర్థం చేసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. నమోదవుతున్న అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లా వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వివివి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో చెవిటి మూగ వికలాంగులకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు.

కార్టూ'నిజం'



అమలాపురం-ఎస్.యానాం రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అమలాపురం-ఎస్.యానాం ఆర్ అండ్ బి ప్రధాన రహదారిని శాశ్వత రహదారిగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. అమలాపురం-ఎస్.యానాం ప్రధాన రహదారిలోని చల్లపల్లిలో సర్పంచ్ ఇసుకపట్ల జయమణి అధ్యక్షతన ఒఎన్‌జిసి నిధులు రూ.81 లక్షలతో సుమారు రెండు కిలోమీటర్ల మేర నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు సోమవారం ఎంఎల్ఎ ఆనందరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఆనందరావు మాట్లాడుతూ అమలాపురం నుంచి ఎస్.యానాం వరకు ఉన్న రహదారిని 40 అడుగుల మేర వెడల్పు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఎస్.యానాంలో రవ్వ చమురు క్షేత్రంతో పాటు పర్యాటక కేంద్రంగా బీచ్‌ను అభివృద్ధి చేస్తున్న తరుణంలో ఈ రహదారి ప్రాధాన్యత చోటు చేసుకుందన్నారు. అమలాపురం నుంచి చల్లపల్లి వరకు ప్రధాన పంట కాలువను అనుకొని ఈ రహదారి ఉందని, ఈ రహదారిని అభివృద్ధి చేయడంతో పాటు పంట కాలువ అవతలి వైపు ఉన్న రోడ్డును కూడా పూర్తిస్థాయిలో ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. పంట కాలువపై అవసరమైన చోట్ల వంతెనల నిర్మాణాలను కూడా చేపడతామన్నారు. చల్లపల్లి గ్రామాన్ని ఒఎన్‌జిసి దత్తత గ్రామంగా తీసుకునేందుకు కూడా చర్యలు తీసుకుంటానని ఎంఎల్ఎ ఆనందరావు తెలిపారు. గ్రామంలో తాగునీరు తదితర సమస్యలను సర్పంచ్ జయమణి తోపాటు గ్రామస్తులు ఎంఎల్ఎ ఆనందరావు దృష్టికి తీసుకురాగా దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, కుంపట్ల

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

నరసింహారావు, ఇసుకపట్ల రఘుబాబు, సుంకర రాంబాబు, పోలిశెట్టి శివాజీ, బూసి బుజ్జిదొర, గొలకోటి చిన్న, దంగేటి బాబులు, సుంకర చిన్నబ్బాయి, పోలిశెట్టి ఉమా, నిమ్మకాయల పేరయ్య నాయుడు, పోలిశెట్టి కిట్టయ్య, కుంపట్ల రమేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవనీయమైనది

ప్రజాశక్తి-కొత్తపేట

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవనీయమైనదని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. వాడపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గౌరీకృష్ణ ఉద్యోగ విరమణ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హెచ్‌ఎం వై.చంద్రశేఖరం అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎంఎల్ఎ సత్యానందరావు మాట్లాడుతూ వాడపాలెంకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులు అద్దంకి కేశవరావు పద్మావతి దంపతులు పనిచేసిన స్కూలులోనే వారి కోడలు గౌరీకృష్ణ టీచర్‌గా పనిచేయడం, ఇక్కడే ఉద్యోగ విరమణ చేయడం యాధృచ్ఛికమే అయినా ఎంతో ఆనందదాయకం అన్నారు. ఇక్కడి వాతావరణం చూస్తుంటే గౌరీకష్ణ టీచర్ విద్యా బోధనలో ఎంతటి ప్రతిభావంతురాలో అర్థం అవుతోందన్నారు. ఈమె భర్త బుద్ధుడు మాస్టారు సహా కుటుంబికులందరూ దశాబ్దాలుగా విద్యాసేవకు అంకితమయ్యారని తెలిపారు. ఈ సభలో కార్యక్రమానికి ఎంఇఒలు మట్టపర్తి హరిప్రసాద్, కె.లీలావతి, చీకట్ల రామారావు, సర్పంచ్ త్సామా ఆదినారాయణ, వైస్ సర్పంచ్ ఎన్.సూర్యకాంతం, విద్యాకమిటీ చైర్మన్ సింగిరెడ్డి గోవిందస్వామి, వైస్ చైర్మన్ డి.సత్యవేణి, తల్లెమ్మ, పెదపూడి బాపిరాజు, కరిబండి సుబ్బారావు, కురచ ప్రకాశరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

వసంత్‌కుమార్ ఆశయ సాధనకు కృషి చేస్తాం

ప్రజాశక్తి-అమలాపురం

సిపిఎం సీనియర్ నాయకులు పచ్చిమాల వసంత కుమార్ ఆశయ సాధనకు కృషి చేస్తామని పలువురు అన్నారు. వసంత కుమార్ 2వ వర్ధంతి సభ అమలాపురం ఎంప్లాయీస్ హోమ్‌లో సోమవారం నిర్వహించారు. తొలుత పార్టీ సీనియర్ నాయకులు పీతల రామచంద్రరావు, ఎం.భాస్కరరావు వసంతకుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బలరామ్, జి.దుర్గాప్రసాద్ మాట్లాడారు. వసంత్ కుమార్ నిరంతరం పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల కోసం తన జీవితాంతం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడి శ్రీరామ్మూర్తి, ఎ.లక్షణ్, బేబీ శంకర్, పి.శివ పాల్గొన్నారు.

వసంత కుమార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

ఎస్‌సి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు https://apobh-mms.apcfss.inలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపిడిఒ బికెఎస్-ఎస్.వెంకట రామన్న తెలిపారు. ఏప్రియల్ 14 నుంచి మే 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలకు మండలంలోని 17 గ్రామాల సచివాలయాల్లో సంప్రదించాలన్నారు.

లీజు చెల్లించడం లేదని ఆర్‌డిఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి -మామిడికుదురు

కరవాకలో ఒఎన్‌జిసి డ్రిల్ సైటుకు రైతుల నుంచి తీసుకున్న భూములకు లీజు చెల్లించడం లేదంటూ రైతులు సోమవారం అమలాపురం ఆర్‌డిఒ మాధవికి ఫిర్యాదు చేశారు. 2009-2010లో వరి పంట పండే 6.50 ఎకరాల సాగు భూమి లీజుకు తీసుకున్నారని, 2020-2021 నుంచి లీజు చెల్లించక ఇబ్బంది పెడుతుండటంతో అప్పటి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఏడు రోజులపాటు ఒఎన్‌జిసి వాహనాలను నిలిపివేయడంతో అప్పట్లో రెండేళ్ల లీజు చెల్లించారని, 2022-2023 నుండి నిలిపివేసిన లీజు ఇప్పించేందుకు చర్యలు తీసుకుని న్యాయం చేకూర్చాలని విన్నవించారు. లేకుంటే త్వరలో ఒఎన్‌జిసి వాహనాల రాకపోకలు నిలిపివేస్తామని పేర్కొన్నారు

ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

ధాన్యంను ఆర్‌ఎస్‌కెల ద్వారా పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు నేతృత్వంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. తక్షణం జిల్లాలోని అన్ని గ్రామాలలో ఉన్న వ్యవసాయ భూములకు సంబంధించిన మురుగు కాలువలను తవ్వాలని, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, దేశినీడి ఉదయ భాస్కరరావు, పెనుమత్స జగ్గప్పరాజు, సంగీత సత్యనారాయణ, అయితాబత్తుల సుభాషిణి, మాచవరపు శివన్నారాయణ, పార్టీ నాయకులు ఒంటెద్దు బాబీ, నీతిపూడి బాల సత్యనారాయణ, దేవరపల్లి రాజేంద్ర ప్రసాద్, గండి భాస్కరరావు, మీసాల బాబీ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించాలి

ప్రజాశక్తి-రావులపాలెం, రామచంద్రపురం

కేంద్రప్రభుత్వం రూపొందించిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామని ముస్లిం ఐక్య వేదిక కన్వీనర్ షేక్ అన్సారీ హెచ్చరించారు. రావులపాలెంలో సోమవారం ముస్లిములు ఆందోళన చేపట్టారు. స్థానిక మసీదు వద్ద నుంచి కోనసీమ ముఖద్వారం, రావులపాడు జంక్షన్, అంబేద్కర్ నగర్, మార్కెట్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగాన్ని రక్షించాలని, దేశాన్ని పరిరక్షించాలని, వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్, మండల కార్యాలయాల్లో వినతిపత్రాలు అందించారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తరతరాలుగా దేశ ప్రజల మధ్య ఐఖ్యతను విచ్చినం చేయాలనే బిజెపి వ్యూహాత్మకంగా వ్యవహరించి ఇటువంటి వాటికి నాంది పలుకడం దురదృష్టం అన్నారు. ఈ ర్యాలీలో మేలుకో ఆంధ్ర సభ్యుడు థామస్ పల్లి థానం, కమ్యూనిస్టు నేతలు కొండా దుర్గారావు, ఎంపీజ్ కోశాధికారి వలియా, పౌర సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో ముస్లిముల నిరసన

రావులపాలెంలో ముస్లిముల ప్రదర్శన

రామచంద్రపురం భారత రాజ్యాంగ ఆర్టికల్ 25కి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సోమవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని ద్రాక్షారామం, వేగాయమ్మపేట, చేదువాడ, కాజులూరు, గొల్లపాలెం, అముజూరు, పసలపూడి, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ముస్లిములు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ద్రాక్షారామ యానాం సెంటర్ నుంచి బయల్దేరి రాజగోపాల్ సెంటర్‌కు చేరుకొని అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు.

మలేరియా వ్యాధులపై పోస్టర్ విడుదల చేస్తున్న అధికారి

మలేరియా, డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కె.గంగవరం

జిల్లాలో పెరిగిపోతున్న మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన సోమవారం మండలంలోని పామర్రు ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సిబ్బందితో మాట్లాడారు. జ్వరం కేసులు వచ్చేటప్పుడు తప్పనిసరిగా రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధినిర్ధారం చేయాలని, దోమల వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మలేరియా డెంగ్యూ వ్యాధులపై ముద్రించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యులు హర్షిత, విష్ణువర్ధన్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

జాతర వివాదంలో వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు వనువులమ్మ జాతరలో శుక్రవారం రాత్రి జరిగిన గొడవలో శివకోటి గ్రామానికి చెందిన పినిశెట్టి బుజ్జిపై కేసు నమోదు చేశామని రాజోలు ఎఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. జాతరలో ఒక సినీహీరో పాటలను పదేపదే వేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన చంద్రరావుపై పినిశెట్టి బుజ్జి దాడి చేశాడనిఫిర్యాదు చేశారన్నారు. చంద్రరావు ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పేకాడుతున్న 11 మంది అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురంలో పేకాట ఆడుతున్న 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంఇచ రూ.37వేల నగదు, ఒక కారు, ఏడు బైకులను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. వంగలపూడి గ్రామానికి చెందిన గద్దె నాని అలియాస్ జ్ఞానేంద్రప్రసాద్, చినకొండేపూడికి చెందిన కాండ్రు శేఖర్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రాథమిక అంచనాకు వచ్చారు. గద్దె నానిపై గతంలో పలు కేసులు ఉన్నాయి.

బైకులు ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రగాయాలపాలయ్యాడు. స్థానిక గొడౌన్లలో పని చేస్తున్న రాయవరం మండలం ఉలపల్లికి చెందిన రాయుడు దుర్గాప్రసాద్ పని ముగించుకుని సోమవారం రాత్రి ఇంటికి తిరిగి వెళ తున్నాడు. అతను సామర్లకోట షుగర్ ఫ్యాక్టరీ వద్దకు చేరుకునే సరికి కాకినాడ వైపు వెళ్తున్న దుర్గాడ చినబాబురాజు బైకును బలంగా ఢీకొనడంతో ఇద్దరూ కింద పడి పోయారు. ఈ సమయంలో అదే దారిలో వెళ్తున్న వ్యాన్ దుర్గాప్రసాద్‌ను ఢీకొని, సుమారు 20 అడుగుల మేర ఈడ్చుకొని పోయింది. దీంతో దుర్గాప్రసాద్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో సామర్లకోట ట్రాఫిక్ ఎస్ఐ గరగరావు ఘటనా స్థలానికి చేరుకుని అదే వ్యాన్ లో క్షతగాత్రుని కాకినాడ ఆసుపత్రికి తరలించారు.

ఆటోను ఢీ కొన్న వ్యాను

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని కోరంగి చెట్టు వద్ద వ్యాను ఆటోను ఢీకొన్న ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..సోమవారం ఉదయం కోరంగి పంచాయతీ బొడ్డు చిన వెంకటాయపాలెం నుంచి కాకినాడ వెళ్తున్న ఆటో జాతీయ రహదారి పైకి రాగానే యానం నుంచి హోటల్ వ్యర్థాల లోడుతో కాకినాడ వైపు వెళ్తున్న వ్యాను బలంగా ఢీకుంది. దీంతో ఆటో డ్రైవర్ చిన్న, చాకచక్యంగా ఆటోను రోడ్డు పక్క చెరువులో దింపడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో బొడ్డు చిన వెంకటాయపాలెంకు చెందిన కొపనాతి కామేశ్వరరావు, కొపనాతి కాసుబాబు, కొపనాతి పెదఅచ్చిరాజులకు గాయాలయ్యాయి. క్షతగాత్రలను కాకినాడ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. వారిలో కామేశ్వరరావు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. వ్యాను అదుపులోకి తీసుకుని కోరంగి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రావెల్ ట్రాక్టర్ల స్వాధీనం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ ట్రాక్టర్లను గొల్లప్రోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేబ్రోలు విఆర్ఒకి వచ్చిన సమాచారంతో చేబ్రోలు నుంచి దుర్గాడకు అక్రమంగా తరలిస్తున్న నాలుగు గ్రావెల్ ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

సాగుకు విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని అంకంపాలెంలో సోమవారం రైతు భరోసా కేంద్రం వద్ద పిఎం డిఎస్ కిట్స్ నవధాన్యాలను పంపిణీ చేశారు. నవధాన్యాల సాగు, విత్తనాలు తయారు చేయడంపై కొత్తపేట వ్యవసాయ అధికారి ఎడిఎ రామారావు వివరించారు. ఎకరం పొలంలో 20 రకాలు విత్తనాలు వేయడం వల్ల భూమిలో భూసారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా రిలే దీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు ఆధ్వర్యాన సోమవారం రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ దీక్షలో ముఖ్యఅతిథిగా మాల మహానాడు అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ పాల్గొన్నారు. ఎస్సి వర్గీకరణ ఆర్డినెన్స్ వెంటనే రద్దు చేయాలని లేకుంటే, జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని రత్నాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వర్గీకరణ ఆర్డినెన్స్‌ను రద్దు చేసే వరకు దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని తెలిపారు. కొంకి వెంకట్రావు, చీకురుమల్లి కిరణ్ కుమార్, వరలక్ష్మి నరసింహారామ్, కాశి వీర వెంకట సత్యనారాయణ, నల్లా నరసింహామూర్తి, జిత్తుక సత్యనారాయణ, మూడుదొడ్డి సత్యనారాయణ, పచ్చిమాల శ్రీనివాసరావు, జిత్తుక రాంబాబు, పోతుల సుందరం, పాము సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రామ సభలే అభివృద్ధికి తొలిమెట్టు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

గ్రామ సభలే అభివృద్ధికి తొలిమెట్టు అని కూటమి నాయకులు అన్నారు. సోమవారం ఇంద్ర పాలెంలో జరిగిన గ్రామ సభ పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్ ఆధ్వరంలో జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డిపట్ల.అప్పారావు, సూతి. శ్రీనివాసరావు, ఎం.గంగయ్య, .రామలింగేశ్వర రావు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.65,054 విరాళం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామి ఆలయంలో అన్నదానం నిమిత్తం మండలంలోని గుడివాడకు చెందిన దాత ఎన్.పవన్‌కుమార్ రూ.65,054 విరాళాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావుకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరాటే విద్యార్థినులకు సాయం

ప్రజాశక్తి-కడియం

కడియం గ్రామానికి చెందిన చిలుకూరి ప్రభ ఆరుగురు కరాటే విద్యార్థినులకు యూనిఫామ్స్ నిమిత్తం రూ.13 వేలను అందించారు.కడియం జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ ద్వారా వీటిని అందించారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న చిలుకూరు ప్రభను ఉపాధ్యాయ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ, హెచ్ఎం, ఉపాధ్యాయులు, వెలుగుబంటి నాని అభినందించారు. ఈ సందర్భంగా కడియం ప్రభుత్వ బాలిక వసతిగృహం వార్డెన్ వెంకటలక్ష్మి రూపొందించిన కరపత్రాన్ని ఎంపిపి ఆవిష్కరించారు. బాలికలు వసతిగృహంలో చేరి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వార్డెన్ కోరారు..

విపత్తులపై నేడు మాక్‌డ్రిల్

ప్రజాశక్తి - సీతానగరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు, విపత్తుల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో ప్రకతి వైపరీత్యాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు తూర్పు గోదావరి జిల్లాలో మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. కలెక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో, పోలీస్, ఫైర్, మెడికల్, పంచాయతీ రాజ్, ఐసిడిఎస్, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, జంతు సంవర్ధక శాఖ, ఫిషరీస్, ట్రాన్స్‌పోర్ట్, ఎయిర్ ఫోర్స్ మొదలైన ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎపిడిఆర్ఎఫ్ బృందంతో కలిసి ములకల్లంకలో మంగళవారం ఉదయం 8.30 గంటలకు ఈ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నారు. దీన్ని విజయవంతం చేయాలని తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని ఎస్.ముప్పవరం పంచాయతీ కార్యాలయంలో సోమవారం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శిక్షణలో భాగంగా పంచాయితీ విస్తణాధికారి, రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వివిధ శాఖల సిబ్బందికి శిక్షణ అందించామని ఇఒపిఆర్‌డి ఎన్.శ్రవణ్ కుమార్ తెలిపారు. మొదటిరోజు శిక్షణలో భాగంగా వరదలు, భూకంపాలు, కరువు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్లను వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా కల్చరల్ డే

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి భాష్యం స్కూల్లో కల్చరల్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాష్యం జోనల్ ఇన్‌ఛార్జి వి.ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటుగా సహపాఠ్య కార్యక్రమాలైన క్విజ్, వక్తృత్వం, స్పెల్ బీ వంటి పోటీలు, క్రీడలు, నృత్యం, యోగా వంటి పాఠ్యేతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పదేళ్లుగా సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి.పేరయ్యనాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయాలి

ప్రజాశక్తి - సీతానగరం

విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయాలని రఘుదేవపురం గ్రామస్తు సోమవారం జనసేన నాయకుడు బొబ్బిరెడ్డి సూరిబాబు ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. ఆంజనేయస్వామి గుడి వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామంలో అప్రకటిత కోతలు ఎక్కువ అయ్యాయన్నారు. ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ వారికి ఫోన్ చేసినా వారు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎలక్ట్రికల్ ఎఇ, లైన్‌మెన్‌లు అక్కడికి చేరుకున్నారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

బడిబాటలో పాల్గొన్న ఎంఎలఎ బండారు సత్యానందరావు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో బడి బాట

ప్రజాశక్తి-కొత్తపేట

యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరక ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కొత్తపేట మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి యుటిఎఫ్ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రభుత్వం చేపడుతున్న తల్లికి వందనం, ప్రైమరీ స్కూల్ ఏర్పాటు, ఇతర సౌకర్యాల గురించి వివరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరూ బడిలో చేరేటట్లు చేయడం, ప్రభుత్వ విద్యారంగం బలోపేతం ఈ కార్యక్రమ ఉద్దేశం అని పేర్కొన్నారు. అనంతరం కొత్తపేట శివారు శ్రీనివాసపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, ఉప సర్పంచ్ విళ్ళ మారుతి ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి, వాసంశెట్టి సత్యనానారాయణ, యుటిఎఫ్ నాయకులు వై.మురళి, టి.విజయకృష్ణ, కెపిహెచ్ సూర్యారావు, జి.రామ్ కుమార్, ఎం.నాగరాజు, గుత్తుల శ్రీనివాస రావు, సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయంతి వేడుకల్లో పాల్గొన్న సభ్యులు

అంబేద్కర్ ఆలోచన విధానమే శరణ్యం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అంబేద్కర్ ఆలోచనా విధానమే ఈ దేశానికి శరణ్యమని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పెనుమాల సుధీర్ పేర్కొన్నారు. అయినాపురం నీలంవారి పేటలో సిద్ధార్థ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పి.సుధీర్, ఎన్.ధర్మారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మారావు మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు తొలగి సమసమాజ స్థాపనకు విద్య ఎంతో ఉపకరిస్తుందని, విద్యావంతమైన సమాజంతోనే సామాజిక రుగ్మతలు తొలగుతాయాన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోకా రామారావు, పెయ్యిల చిట్టిబాబు, డాక్టర్ రొక్కాల వెంకటేశ్వరరావు, నీలం వెంకట్రావు, సబ్బతి డేవిడ్ రాజ్, ఐ.శివకుమార్, దాసరి చంటి, పోలిశెట్టి నాగేశ్వరరావు, అయితాబత్తుల శ్రీహరి, చీకురుమిల్లి సుధీర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

పారిశుధ్య నిర్వహణపై ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పారిశుధ్య నిర్వహణపై అంచనాల కమిటీ చైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 19 గ్రామ పంచాయతీల కార్యదర్శులను గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులపై అధికారులను ఆరా తీశారు. ఎంఎలఎ వేగుళ్ల మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కొన్ని గ్రామాలలో మొక్కుబడిగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. వారానికి మూడుసార్లు ప్రతి గ్రామంలోను చెత్తను తొలగించడం, రెండుసార్లు డ్రైన్లు క్లీనింగ్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. దోమలు ప్రబలకుండా డ్రెయిన్ల వద్ద మందును స్ప్రే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాక శ్రీనివాస్, పుత్సల శ్రీనివాస్, పువ్వుల చిట్టిబాబు, ఎంపిటిసి కుంచే ప్రసన్న కుమార్, ఎంపిడిఓ కె.రత్నకుమారి, తహశీల్దార్ పి.చిన్నారావు, ఇఒపిఆర్‌డి ఆర్.మోహన్, పంచాయితీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు, పాల్గొన్నారు.

సాయిరామ్‌కు నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ సత్యానందరావు

ఉద్యోగుల సంఘం నేత సాయిరామ్ మృతి

ప్రజాశక్తి - ఆలమూరు, రావులపాలెం

ఆలమూరు మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘ నాయకుడు నిమ్మకాయల సాయిరామ్ (56) సోమవారం రాజమహేంద్రవరంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ప్రస్తుతం ఆయన రావులపాలెం మండలం గోపాలపురం గ్రామ పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శిగా పని చేస్తున్నారు. 1991లో ఆలమూరు పంచాయతీ రికార్డ్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేపట్టిన ఆయన గ్రేడ్-1 కార్యదర్శి స్థాయికి చేరుకున్నారు. పెదపళ్లకు చెందిన సాయిరామ్ ఆలమూరు, చొప్పెల్ల, ఊబలంక, వెదిరేశ్వరం, గోపాలపురం, రావులపాడు తదితర గ్రామపంచాయతీలలో పని చేశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు సాయిరామ్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ ఎ.రాజు, రావులపాలెం ఎంపిడిఒ ఇ.మహేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అసమానతలు తొలగాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

సమాజంలో అసమానతలు రూపు మాపేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతీరావు పూలే వంటి వారు ఎంతో కృషి చేశారని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. వెల్ల గ్రామంలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఆ మహనీయుల త్యాగాల వల్లే సమాజంలో వివక్ష, అసమానతలు తొలగాయని వివరించారు. ఆ మహనీయులను స్మరణకు తెచ్చుకుని వారి బాటలో సాగిపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, ఆకుల నారాయణరావు, దడాల నాగభూషణం, ఏసుబాబు, ఆకుల సతీష్, కొమ్మిరెడ్డి రాముడు, లంక మహేష్, సురేష్, పట్టాభి, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి-కె.గంగవరం

మండలంలోని కుందూరులోని అంగన్‌వాడీ సెంటర్లో సోమవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణుల్లో పౌష్టికాహారం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహార లోపంతో కలిగే వ్యాధులు నష్టాల గురించి వివరించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పంపన సత్యనారాయణ పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని ఉండూరులో బేతెస్థ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 50 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్గొని కొన్ని ఆరోగ్య సూత్రాలు, కుష్టు వ్యాధి పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆరోగ్యం విషయంలో తీసుకోవాల్సిన మందులు వ్యాధిని గుర్తించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కొప్పిశెట్టి రాజ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి చక్కపల్లి రామకృష్ణ, కోశాధికారి మానుపాటి ప్రసాద్, అడబాల సీతారాముడు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఘన సత్కారం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి క్రీడా పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సోమవారం ఘనంగా సత్కరించారు. మండలంలోని మెర్లపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి నెట్ బాల్, త్రోబాల్ పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాల ఆవరణలో పాఠశాల కమిటీ చైర్మన్ పువ్వల లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ మెర్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు ఘనంగా సత్కరించారు. పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లవరపు నాగరాజు, మెర్ల మనోహర్, ఎలిపే వీర్రాజు, రంకిరెడ్డి వినయ్ కుమార్, మెర్ల రామంజనేయులు, నాని మెర్ల సంజు, మెర్లర్ల సూరన్న, హెచ్ఎం.శ్రీహరి, పిఇటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మెర్లపాలెం గ్రామ శివారు వాసంశెట్టి వారిపాలెం మండల పరిషత్ పాఠశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఫైనల్ పరీక్షల్లో మంచి శాతంతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎంఇఒ పాచ్చ సాహెబ్ ద్వారా ప్రశంసా పత్రాలు అందించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకుట్టుకున్నాయి.

ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల కేంద్రమైన ఆత్రేయపురంలోని లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లి పంచాయతీ వాడపర్రుకు చెందిన ఉపాధి కూలీ యాండ్ర సత్యనారాయణ (64) సోమవారం ఉపాధి పనులు చేస్తూ గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందాడు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, ఉపాధి ఎపిఒ, ఎం.వీరబాబు, విఆర్ఓ, వి.ప్రసాద్, నల్లా సత్యనారాయణ, గ్రామ పెద్దలు చప్పిడి దుర్గారావు, జొన్నాడ చిన్ని, బడుగు గణేష్ సంతాపం తెలిపారు.

అవార్డు గ్రహీతలను సత్కరిస్తున్న సభ్యులు

అవార్డు గ్రహీతలకు సత్కారం

ప్రజాశక్తి ముమ్మిడివరం

సామాజిక రంగలలో చేస్తున్న కృషికి గాను ఉగాది నంది పురస్కార అవార్డు గ్రహీతలను సోమవారం ఘనంగా సత్కరించారు. స్థానిక అంబేద్కర్ కన్వెన్షన్ హాల్లో సోమవారం విశ్వజనకళా మండలి ఆధ్వర్యంలో నేరేడుమిల్లి అబ్బులు అధ్యక్షతన అవార్డు గ్రహీతల సన్మాన సభ నిర్వహించారు. విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు వడ్డి ఏడుకొండలు, గొల్లపల్లి గోపిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వజన కళామండలి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మెండి కమల, యడ్ల సురేష్ కుమార్, యలమంచిలి బాలరాజు, శీలం ప్రసాద్, దాకే స్వరూప, విజేష్ శాస్త్రితో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ

ఉపకరణాల పంపిణీ

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు, ఆత్రేయపురం మండలాల్లోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సోమవారం ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. మొత్తం 45 ఉపకరణాలు, సిపి చైర్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్, ట్రైసైకిల్స్, బ్రెయిలీ కిట్, రోలేటర్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఆశలు-ఆశయాలు నెరవేరే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం వెన్నుతట్టి ప్రోత్సహించాలని వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని అన్నారు. వారు కూడా అందరిలాగే మంచి జీవితాన్ని జీవించడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు కుడిపూడి శ్రీనివాసరావు, ఎంపిడిఒ ఇ.ఉమామహేశ్వరరావు, ఎంఇఒ బి.శ్రీనివాసరాజు, గుత్తుల పట్టాభిరామారావు, జక్కంపూడి వెంకటస్వామి, డి.రమేష్ బాబు, నందం సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రమశిక్షణ, దక్షతతో విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

ఉద్యోగ నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, దక్షత కలిగిన రాంబాబును ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని డిఇఒ షేక్ సలీం బాషా అన్నారు. తొండవరం హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ మట్టపర్తి రాంబాబు మే నెలాఖరున ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం హెచ్ఎం పివి.కేశవాచార్యులు అధ్యక్షతన సన్మాన సభ నిర్వహించారు. రాంబాబు వెంకట రమణమ్మ దంపతులను ఘనంగా సత్కరించారు. ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో చేసిన సేవలకు ప్రజలలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి బూడిద వరలక్ష్మి, ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, సర్పంచులు పేరాబత్తుల దొరబాబు, మద్దింశెట్టి సుబ్బారావు (దొరబాబు), ఎంపిటిసి వాకపల్లి దొరబాబు, మాజీ చైర్మన్ కేతా రాజు, హైస్కూల్ కమిటీ చైర్మన్ పేరాబత్తుల వెంకట సుబ్బారావు, గంటి శ్రీనివాస్, ఎం.చంద్రరావు, ఎవి.అప్పారావు, పి.వెంకటేశ్వరరావు, పిల్లి త్రిమూర్తులు, గాదె శ్రీనివాసరావు, కొంపెల్ల వాణి, కె.వెంకటేశ్వరరావు, కందాల గణేష్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న సర్పంచ్ ఊర్మిళాదేవి

వీవర్స్ కాలనీలో ట్యాంక్ నిర్మించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విలసవిల్లి వీవర్స్ కాలనీలో తాగునీటి వాటర్ ట్యాంక్ నిర్మించాలని గ్రామ సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపిడిఒ పిఎస్.రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సుమారు 7 వేల మంది జనాభా ఉన్నారని, వారికి ప్రస్తుతం గ్రామంలో కేవలం లక్షా 50 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ మాత్రమే ఉందని తెలిపారు. దీని కారణంగా వీవర్స్ కాలనీకి నీరు సరిపోవడం లేదన్నారు. గత ప్రభుత్వంలో వీవర్స్ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఆ నిధులు మంజూరులో వీవర్స్ కాలనీ పేరుకు బదులు విలసవిల్లి శివారు గోకనవిల్లి అని రావడంతో నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులు ముందుకు రాలేదన్నారు.

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NARSIPATNAM
H.M.O.P. No. 88 / 2024
Between:
Mandapureddy Venkata Lakshmi ... Petitioner
And:
Mandapureddy Yesu ... Respondent
To:
Respondent: Mandapureddy Yesu, S/o. Narayana, Coolie, R/o. D.No. 3-71, Velamapeta Street West Gondagudem (m) Korukonda Mandal, E.G.Dist-533289.
యిందలి Respondent పై H.M.O.P.No. 88/2024 దావా పరిహార నిమిత్తము శ్రీకోర్టు వారు అదేశము ప్రకారము మీకు ఎన్నిసార్లు దావా సమన్లు (నోటీసులు) పంపించినను తీసుకోనందున శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు (సమన్లు) పంపడమైనది. సదరు విషయములు మీకు ఎట్టి ఆక్షేపణలయున్నను తే: 08-05-2025 దిన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనిచో మీ పై పరోక్షమున తీర్మానము చేయుదురు.
Hg. Date : 08-05-2025
RUTHALA APPA RAO
Advocate,
Narsipatnam-531116
Cell : 9849830575
Narsipatnam
Dt. 21-04-2025

CHANGE OF NAME
I, Peruri China Veerraju (NEW NAME) S/o Late Veerraju, Resident D.No.5-72, Rice Milll Street, Near Rice Mill, Devarapalli Mandalam, VTC Yernagudem, E.G.Dist., -534313, A.P Do hereby inform to the Public that my name wrongly entered in passport Peruri China Veera Raju (Old Name) has been changed to Peruri China Veerraju (New Name) for all transactions.

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 49/2023
Between :
బాదం సత్యనారాయణ ...వాది
మరియు
బాదం క్రాంతి కుమార్ సుబ్బారావు శ్రేష్ఠి వగైరాలు ...ప్రతివాదులు
14వ ప్రతివాది :
కారుమూరి రంగనాయకమ్మ, భర్త విశ్వనాద్, డోర్ నెం.4-5, పెద రామాలయం వీధి, దివిలి.
కోర్టు వారి ఆర్డరుపై తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తమై నోటిసులు వంపుతుండగా మీరు అందుకోకుండా ఉన్నందున, ఇందుమూలముగా తెలియచేయునదేమనగా పై నెంబరు వ్యాజ్యము వాయిదా ది. 28-04-2025న ఉన్నందున, సదరు తేదీన పై కోర్టువారి ఎదుట మీరు ఉదయం గం. 10-30 నిll లకు స్వయంగా కాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని గ్రహించగలరు.
కొత్త మాణిక్యాలరావు, న్యాయవాది
అన్నపూర్ణ థియేటర్ వెనుక, కుంతి మాధవనగర్, పిఠాపురం
పిఠాపురం.
ది.21-4-2025
సెల్: 94403 41790

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 1640/2018 in O.S. 362/2018
Between:
కొండేపూడి సుబ్రహ్మణ్యం ...పిటీషనర్ / వాది
మరియు
నందూరి ప్రభాకర రామారావు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
R6. నందూరి వెంకట లక్ష్మి అచ్యుత వల్లి, W/o. లేట్ నందూరి ప్రభాకర రామారావు, 51 సంll లు, హిందూ, గృహిణి, R/o.డో.నెం.2-59, ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.
R7. నందూరి సత్య వెంకట ప్రదీప్, S/o. లేట్ నందూరి ప్రభాకర రామారావు, 24 సంll లు, హిందూ, స్టూడెంట్, R/o.డో.నెం.2-59, ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.
R8. నందూరి ఎస్.ఎస్.వి.ఎస్. లలిత స్వాతి, D/o. లేట్ నందూరి ప్రభాకర రామారావు, 21 సంll లు, హిందూ, స్టూడెంట్, R/o.డో.నెం.2-59, ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.
పై నెంబరు పిటీషన్ నందు R.6,7 మరియు 8 రెస్పాండెంట్స్/ప్రతివాదులు హాజరు నిమిత్తం ది.25-04-2025న వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు ఉదయం గం. 10-30 నిll లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
కముజు సూర్యనారాయణ, పిటీషనర్ తరపు అడ్వకేట్
రామచంద్రపురం. సెల్: 98493 79828
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
తేది: 21-04-2025

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
I.A. No. 619/2024 in A.S. No. 6/2023
Between:
గిడ్డి రాజబాబు -పిటీషనరు/ అప్పిలెంటు
AND
కుసుమ జగదీష్‌బాబు
మరియు 12 వగయిరాలు
-రెస్పాండెంట్లు/ రెస్పాండెంట్లు
12వ రెస్పాండెంటు: నల్లమిల్లి లత, D/o. లేటు పులగం సత్యనారాయణరెడ్డి, వయస్సు 44 సంllలు, హౌస్ వైఫ్, డోర్ నెం. 6-15, కొంకుదురు గ్రామం, బిక్కవోలు మండలం.
13వ రెస్పాండెంటు: సత్తి అంబిక, D/o. లేటు పులగం సత్యనారాయణరెడ్డి, వయస్సు 42 సంllలు, హౌస్ వైఫ్, డోర్ నెం. 6-15, కొంకుదురు గ్రామం, బిక్కవోలు మండలం.
పై నెంబరు పిటీషన్‌లో (లేటు) పులగం సత్యనారాయణరెడ్డి వారసులు అయిన 12వ రెస్పాండెంట్, 13వ రెస్పాండెంట్‌లకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపించినను తీసుకొనక బుద్ధిపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. సదరు 12వ, 13వ రెస్పాండెంట్స్‌లు హాజరు నిమిత్తం ది. 07-5-2025 సం॥ తేదీన వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
జి.వి.కృష్ణప్రకాష్
పిటీషనరు/ అప్పిలెంటు తరపున అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848162554

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
A.S. No. 6/2023
Between:
గిడ్డి రాజబాబు -అప్పిలెంటు
AND
కుసుమ జగదీష్‌బాబు
మరియు వగయిరాలు -రెస్పాండెంట్లు
1వ రెస్పాండెంటు: కుసుమ జగదీష్‌బాబు, తండ్రి: చిట్టిబాబు, వయస్సు 41 సం॥లు, వ్యాపారము, డోర్ నెం. 1-20-3, రాజరపు వారి స్ట్రీట్, కొండయ్యపాలెం, కాకినాడ.
5వ రెస్పాండెంటు: నాగళ్ళ జానకిరామయ్య, తండ్రి: వెంకన్న, వయస్సు 63 సం॥లు, వ్యాపారము, డోర్ నెం. 1-234, అచ్చంపేట, సామర్లకోట మండలం.
6వ రెస్పాండెంటు: నాగళ్ళ అనంతలక్ష్మి, W/o. జానకిరామయ్య, వయస్సు 58 సం॥లు, హౌస్ వైఫ్, డోర్ నెం. 1-234, అచ్చంపేట, సామర్లకోట మండలం.
7వ రెస్పాండెంటు: నాగళ్ళ మురళి శ్రీనివాస్, తండ్రి: జానకిరామయ్య, వయస్సు 39 సం॥లు, వ్యాపారము, డోర్ నెం. 1-234, అచ్చంపేట, సామర్లకోట మండలం.
పై నెంబరు అప్పీలు నందు 1వ, 5వ, 6వ, 7వ రెస్పాండెంట్‌లకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపించినను తీసుకొనక బుద్ధిపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. సదరు రెస్పాండెంట్స్ హాజరు నిమిత్తం ది. 07-5-2025 సం॥ తేదీన వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని ఎడల పై అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
జి.వి.కృష్ణప్రకాష్
పిటీషనరు/ అప్పిలెంటు తరపున అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848162554